నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

శుక్రవారం 8 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 8, 2023

RANGAREDDY

పేజీలు PAGES : 8




షాబాద్ మండలంలోని
ముద్దెంగూడ గ్రామ పంచాయతీ కార్యాలయం



# పల్లెపోరు

## సర్పంచ్ ఎన్నికలకు ఎస్ఈసీ కసరత్తు

అసెంబ్లీ ఎన్నికల కోలాహలం ముగిసిందో..లేదో.. అప్పుడే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నది. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి ఒకటో తేదీతో పాలకవర్గాల గడువు ముగియనుండడంతో ఎన్నికలకు ఈసీ కసరత్తును ముమ్మరం చేసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. సిబ్బంది, పోలింగ్ కేంద్రాల వివరాల సేకరణ ప్రక్రియను చేపడుతూనే..ఈ నెల 30లోగా ఆర్వోలు, సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 200 మంది ఓటర్లకు ఓ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. కాగా జిల్లాలోని 558 గ్రామపంచాయతీలు, 4,992 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. గతంలో మూడు విడుతల్లో ఎన్నికలు నిర్వహించారు. ఈసారి ఎన్ని విడుతల్లో ఎన్నికలు నిర్వహించాలనే దానిపై జిల్లా అధికారులు ఇచ్చే నివేదిక ఆధారంగా ఈసీ నిర్ణయం తీసుకోనున్నది. సిబ్బంది సరిపోకపోతే ప్రభుత్వరంగ సంస్థలు, కేజీబీవీ, మాడల్ స్కూళ్లు, గురుకులాలు, ఎయిడెడ్ పాఠశాలలు, ఇతర సంస్థల సిబ్బందిని ఎన్నికల విధులకు వినియోగించనున్నారు. ఇక పల్లెల్లో ఎన్నికల సందడి మొదలుకానున్నది.

-రంగారెడ్డి, డిసెంబర్ 7(నమస్తే తెలంగాణ)

జిల్లా అధికారులూ సన్నద్ధం

సిబ్బంది, పోలింగ్ కేంద్రాల వివరాల సేకరణ

ఈ నెల 30 లోపు ఆర్వోలు, సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు

జిల్లాలోని 558 పంచాయతీలు, 4992 వార్డులకు ఎన్నికలు

ఫిబ్రవరి ఒకటిన ముగియనున్న సర్పంచ్‌ల పదవీ కాలం

8లో





రాష్ట్ర అసెంబ్లీ మూడో స్పీకర్‌గా

# గడ్డం ప్రసాద్‌కుమార్

- బాధ్యతలు నిర్వర్తించనున్న వికారాబాద్ ఎమ్మెల్యే
- సంబురాల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

వికారాబాద్, డిసెంబర్ 7(నమస్తే తెలంగాణ): వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ శాసనసభ స్పీకర్‌గా నియమితులయ్యారు. రాష్ట్ర అసెంబ్లీ మూడో స్పీకర్‌గా ఆయన బాధ్యతలు నిర్వర్తించనున్నారు. వికారాబాద్ నియోజకవర్గం నుంచి ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2012లో కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంలో చేనేత, జౌళిశాఖల మంత్రిగా పనిచేశారు. అయితే ఆయన మంత్రి పదవి ఆశించినప్పటికీ సామాజిక సమీకరణాల దృష్ట్యా ఆ పార్టీ అధిష్ఠానం ఆయన్ను స్పీకర్‌గా నియమించింది. శాసనసభ స్పీకర్‌గా ప్రసాద్‌కుమార్ నియమితులు కావడంతో వికారాబాద్‌లో ఆ పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు.



బుగ్గ రామలింగేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

శివాలయాలకు

# కార్తిక శోభ

కిటకిటలాడుతున్న ఉమ్మడి జిల్లాలోని ఆలయాలు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. కార్తిక మాసాన్ని పురస్కరించుకుని భక్తులు ఆలయాలకు పోటెత్తుతున్నారు. గుండాల్లో స్నానాలు చేసి పరమశివుడికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. గురువారం మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామ సమీపంలో ఉన్న బుగ్గ రామలింగేశ్వరాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

- న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ




బొంరాస్‌పేట మండలంలోని
తుంకిమెట్ల గ్రామ పంచాయతీ కార్యాలయం